# భయంకర సంఘటన

"నా జీవితములో నే నెదుర్కొన్న భయంకర సంఘటనా!" అడిగాడు తన యూనిట్ మెంబర్స్‌తో ఓ అవుట్‌డోర్ లోకేషన్‌లో ముచ్చటిస్తున్న చిత్ర నిర్మాత.

"అవను చెప్పండి" అడిగాడు ఆ చిత్ర నటుడు.

"మొదటి చిత్రం సగం అవ్వక ఆ కథ సెన్సార్ రూల్స్‌కి విరుద్ధముగా వుందని ఒక స్నేహితుడు చెప్పాడు. సెన్సార్ బోర్డుకి స్క్రిప్టు పంపితే వాళ్ళు ఫర్వాలేదనేదాకా నీళ్ళు, నిద్ర లేదంటే నమ్మండి"

తర్వాత అ చిత్ర నటుడు చెప్పాడు తన జీవితంలో ఎదుర్కొన్న ఒక భయంకర సంఘటన.

"పది సంవత్సరాల క్రితం టీ నగర్‌లో ఒక ఇల్లు కొన్నాను. ఆ యింటికి ఎవరో చేతబడి చేసారట బయటనుంచి రాళ్ళు వచ్చి పడేవి. ఇంటిలో సామాను వుంచినచోట వుంచినటుండేదికాదు. మనుషులు కనబడేవారుకాదు. ఎవరో నవ్వినట్టు, ఏడ్చినట్టు వినబడేది. పది రోజుల్లో యింకో యింట్లోకి మారాను"

నిర్మాత ఆ చిత్ర దర్శకుడిని అడిగాడు. "మీ అనుభవాలేమయినా వున్నాయా?"

దర్శకుడు గ్లాసులోని బీర్‌ని పూర్తిచేసి చెప్పాడు.

"నాలుగు సంవత్సరాల క్రితం గుంతకల్‌నుంచి మద్రాస్ వసున్నాను కారులో. నిద్రమత్తులో డ్రయివర్ బండిని ఒక ఎద్దుల బండికి గుద్దేశాడు నా వళ్ళంతా రక్తం. కదలటానికి వీలులేకుండా ఇరుక్కుపోయాను కారులో—రక్తం కారిపోతుంది, స్పృహతప్పింది అదృష్టవశాత్తు ఓ ఆర్. టి. సి. బస్ డ్రయివర్ నన్ను చూసి ఆస్పత్రికి తీసుకెళ్ళాడు. పది నిమిషాలు ఆలస్యం అయినా పోయివుండేవాడినట!"

కెమేరామెన్ నిశబ్దంగా వాళ్ళ సంభాషణ వింటూ వున్నాడు గొంతు సర్దుకుని చెప్పాడు.

"మనందరికీ సంబంధించిన ఒక భయంకర సంఘటన ఇందాకే నా దృష్టిలోకి వచ్చింది. గత పదహారు రోజులుగా చిత్రీకరించిన ఫిలిం పూరిగా వృధా అయింది. మద్రాస్‌లోని లేబరేటరీనుంచి టెలిగ్రాం వచ్చింది....కెమేరా షట్టర్ తెరవడం మరిచారు దాన్ని సప్లయి చేసిన ఔట్‌డోర్ యూనిట్ సప్లయిర్"

నిర్మాత క్షణకాలం మౌనములో వుండిపోయారు తరువాత కళ్ళు మూసుకొని బీరుబాటిల్ ఎత్తి గటగట తాగేశాడు.

# అద్భుతమైన చీర

విద్యావతిని సాదారంగా ఆహ్వానించి పలకరించాడు బట్టలదుకాణం యజమాని.

"కులాసానా అమ్మా? మామీద సీతకన్ను వేసారు బొత్తిగా"

"కులాసా. ఎలావుంది మీ వ్యాపారం? కొత్తచీరలేమయినా వచ్చాయా?" చిరునవ్వుతో అన్నది, విద్యావతి ఎదురుగా కౌంటర్ మీద వున్న ఒక సినిమాపత్రికని అప్రయత్నంగా అందుకుంటూ.

బట్టలదుకాణం యజమాని కుర్రాడ్ని కోకోకోలా పట్టుకురమ్మని పంపించాడు. విద్యావతికి గాలి చక్కగా తగిలేలా ఫేన్‌ని ఎడ్జెస్టు చేశాడు.